కర్నూలు | నంద్యాల
వార్త
4 సెప్టెంబర్ . 2023 సోమవారం పేజీలు 4

# 54మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

## - విధుల పట్ల నిర్లక్ష్యం.... బయోమెట్రిక్ హాజరులో అలసత్వం...



**నంద్యాల విద్య, సెప్టెంబరు 03, ప్రభాతవార్త:** జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో విధుల పట్ల అలసత్వం వహిస్తూ గత వారం గైర్హాజరు అయిన 54మంది సచివాలయ సిబ్బందికి షోకాజు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ బయోమెట్రిక్ హాజరును రోజుకు మూడుసార్లు వేయాలి. ప్రతిరోజు ఉదయం 10.30గంటలలోపు, మధ్యాహ్నం 2.30 నుండి 3గంటల మధ్య స్పందన నిర్వహణ కోసం, సాయంత్రం 5గంటల తర్వాత చివరగా నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం నవరత్నాల పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైర్హాజరు కావడం జరుగుతుందన్నారు. ఆగస్టు 21నుండి 26వరకు వారం రోజుల పాటు జీఎస్‌డబ్ల్యూఎస్ వెబ్‌సైట్ నందు ఆన్‌లైనులో నమోదైన హాజరును పరశీలిస్తే వారంలో ఒక్కసారి కూడా బయోమెట్రిక్ వేయని 54మంది సచివాలయ సిబ్బందికి సంజాయిషీ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆళ్లగడ్డ, బనగానపల్లె, చాగలమర్రి, డోన్, కోవెలకుంట్ల, పగిడ్యాల, ప్యాపిలి, రుద్రవరం, బండిఆత్మకూరు, గోస్పాడు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, మిడుతూరు, పాణ్యం, సంజామల, శిరివెళ్ల మండలాల్లోని సచివాలయ సిబ్బంది ఎనర్జీ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు, వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రటరీలు, సర్వే అసిస్టెంట్లు, వెటర్నరీ ఫిషరీ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎం, మహిళా పోలీసు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఎంపీఈఓలు ఉన్నారు. వీరందరూ సంజాయిషీ ఇచ్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# కుండపోత వర్షం..!

- ప్రవహిస్తున్న వాగులు,వంకలు.. పలు కాలనీలు జలమయం



**చాగలమర్రి, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** మండలంలో గత రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం పడింది. సుమారు 10సెం.మీ.ల వర్షపాతం నమోదైంది. ఈ భారీ వర్షానికి వక్కిలేరు, అడ్డవాగు, వంకలు ఉధృతంగా రహదారి పై ప్రవహించాయి. మండలంలోని కలుగొట్లపల్లె, బ్రాహ్మణ పల్లె గ్రామ సమీపంలోని వక్కిలేరు రహదారి పై ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే అహోబిలం వెళ్లే రహదారిలో గల అడ్డవాగు వంక కూడా రహదారి పై పొంగి ప్రవహించడంతో రాకపోకలు స్తంభించి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కాలనీలు జలమయం కావడంతోపాటు పంట పొలాలు నీట మునిగాయి.



# ఫోర్జరీ సంతకాలతో.. ఓటర్ సర్వే..!



- ఇంటింటికీ సర్వేకు వెళ్లేందుకు ఇష్టం లేని బిఎల్ఓల ఘనకార్యం
- సచివాలయాల్లో ఉన్న సంతకాలను సేమ్ టు సేమ్ ఫోర్జరీ
- అధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే బెదిరింపులు ప్రారంభం
- తమకు ఓటు హక్కు వద్దంటూ దండం పెడుతున్న వైనం

రాష్ట్రంలో జరుగుతున్న ఓటరు సర్వే మరో మారు అభాసుపాలయ్యింది. ఇంటింటికి వెళ్లకుండా వారి ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేశారని.. తీసివేశారని.. అభియోగాల నేపథ్యంలో సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ బిఎల్వోలు మళ్లీ తమ ప్రతాపం చూపించారు. ఇందులో సచివాలయాల పాత్ర బాగా ఉంది. ఎన్నికల కమిషన్ ఓటరు ఇంటికి వెళ్లి సర్వే చేయమంటే సర్వేకు వెళ్లకుండా సచివాలయంలో ఇతర ప్రభుత్వ పథకాల మేరకు ఉన్న ఓటర్ల సంతకాలను సర్వే పత్రాలలో ఫోర్జరీ చేసేస్తున్నారు. అధికారులను అడిగితే పరిశీలిస్తామంటూ దాటవేస్తున్నారు. సిబ్బందిని పిలిచి ఈసీకి ఫిర్యాదు చేయకుండా మేనేజ్ చేయాలంటూ సూచిస్తున్నారు. సదరు ఫోర్జరీ చేసిన సిబ్బంది చిల్లర నాయకులతో కలిసి ఓటర్లను బెదిరిస్తున్నారు. ఇదంతా చూస్తున్న ఓటరు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మాపై ఉన్నప్పటికీ... ఇలాంటి ఓటరు సర్వే నమోదు మాకొద్దు బాబు... అంటూ దండం పెడుతున్నారు. ఇలా ఫోర్జరీ సంతకాలు చేసి తిరిగి తమనే బెదిరించే విషయమైతే తమకు అసలు ఓటే వద్దు అంటూ వాపోతున్నారు. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో మాత్రమే కాదు. సాక్షాత్తు పట్టణ ప్రాంతాల్లో జరుగుతోంది. కర్నూలు జిల్లా కేంద్రంలో భాగమైన కల్లూరులో ఇలాంటి ఘణకార్యం వెలుగులోకి వచ్చింది. ఇది ఒక్కటి ఉదాహరణ మాత్రమే. ఇలాంటి ఫోర్జరీ సంతకాలతో బిఎల్వోలు చేస్తున్న మోసాలు ఓటరు జాబితాలో కోకొల్లలు.

కర్నూలు, ప్రభాతవార్త :

ఒక ఓటరుకు సంబంధించి అతను ఇంటికి వెళ్లకుండా అతని సంతకం కావాలి అంటే సచివాలయంలో అతని పేరు మీద ఏ పథకాలు ఉన్నాయి. ఏ విషయంలో అతను సంతకం చేశాడు... అంటూ విచారించి... ఆ పత్రాలను బయటకు తీస్తారు. అందులోని సంతకాన్ని చూసి అదే సంతకం లాగా ఓటర్ సర్వే పత్రాలలో సంతకాలు పెట్టేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని 74వ సచివాలయంలో ఒక ఓటరుకు సంబంధించి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయి. అందులో ఏ ఓటు తప్పు అని తేల్చాల్సిన పరిస్థితి ఉంది. అందుకుగాను సదరు సచివాలయ బీఎల్ఓ ఓటర్ ఇంటికి వెళ్ళాలి.. కానీ ఇంటికి వెళ్లే ఉద్దేశం లేక సచివాలయంలో ఉన్న ఇతర పథకాలలోని అతని సంతకాన్ని ఫోర్జరీ చేసి ఒక ఓటును తీసేశారు. తర్వాత మళ్లీ తాజాగా మరో మారు ఇంటింటి సర్వే జరుగుతుండటంతో సదరు పత్రాలను తీసుకొని కల్లూరు విఆర్వో మద్దిలేటి ఆధ్వర్యంలో మరో వ్యక్తి సదరు ఓటరు ఇంటికి వెళ్ళాడు. ఈ రెండు ఓట్లు ఉన్న పత్రాన్ని ఓటరు ముందు ఉంచి ఇందులో మీరు ఏ ఓటు ఉంచుకుంటున్నారు... అంటూ చూపించాడు. ఇందులో ఈ సంతకం ఎవరు చేశారని సదరు విఆర్ఓ అసిస్టెంట్ను ప్రశ్నించగా మీరే చేశారు కదా అని సమాధానమిచ్చారు. ఇది నా సంతకం లాగా పెట్టారు గాని ఇది ఫోర్జరీ సంతకం అంటూ ఓటరు స్పష్టం చేశాడు.

• వివరాలు 2లో

# గొర్రెల మందపై.. చిరుతపులి దాడి

- భయాందోళనలో పీకలబెట్ట గ్రామస్తులు



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున గ్రామ సమీపంలో ఉన్న గొర్రెల మందపైచిరుతపులి దాడి చేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామానికి చెందిన నక్కల ఈరన్న మేకలదొడ్డిలో ఉన్న గొర్రెల మందపై అర్ధరాత్రి దాటిన తరువాత చిరుతపులి మందపై దాడిచేసి ఒక మేకను చంపివేసిందని బాధితుడు వాపోయాడు. ఎప్పుడూ లేనివిధంగా గ్రామ సమీపంలోకి చిరుతపులి రావడంతో గ్రామస్తులు వణికిపోతు న్నారు. చిరుతపులి ఎప్పుడు గ్రామంలోకి చొరబడుతుందోనని రైతులు పొలాలు వెళ్ళగానికి కూడా భయపడుతున్నారు. పిల్లలు, మహిళలు బయటికి రావడం లేదని చిరుతపులి జాడను గుర్తించి తక్షణమే అటవీ శాఖ అధికారులు చిరుతపులిని బంధించాలని గ్రామ సర్ప ంచ్ మూలింటి లక్ష్మి, మూకారెడ్డిలు అటవీ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే చిరుతపులి దాడిలో చనిపోయిన గొర్రెల యజమానికి తక్షణం నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరారు.

# వర్షంరాకతో.. సంతోషం వ్యక్తం..!

: పొగాకు సాగులో నిమగ్నమైన రైతాంగం
: పగిడ్యాలలో వర్షపాతం 42.6 మిల్లీమీటర్లు



**పగిడ్యాల, సెప్టంబరు 3, ప్రభాతవార్త** ప్రకృతిపై అధారపడి భూమినినమ్ముకుని తానుజీవిస్తూ వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పిస్తున్న రైతులు, ఒక కారుపంట పంటపండక నష్టంవచ్చినా రెండవకారు పంటపండి లాభంవస్తుందనీ కష్టాలుతొలగిపోతయనీ అశతో వ్యసాయాన్ని నమ్ముకుని రైతులు జీవనయానం కొనసాస్తున్నారు. అయితే వ్యవసాయంరైతులకు ఆశలజూదంగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు. పగిడ్యాల మండలంలో అదివారం తెల్లవారుఝామున వర్షం పడటంతో రైతులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు. రైతన్నలు వర్షంకోసం ఎదురు చూసిన సకాలంలో రాకపోవడంతో నిరాశ చెందారు. అయితే ఎట్టకేలకు వర్షం పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు, మిరప, ఉల్లిసాగుచేసేందుకు పొలం సిద్దం చేసిన రైతులు పొగాకు, మిరప, ఉల్లిసాగుచేసే పనుల్లో నిమగ్నమయ్యారు. పగిడ్యాలలో వర్షపాతం 42.6 మిల్లీమీటర్లు నమోదైనట్లు రెవెన్యూసిబ్బంది తెలిపారు.

# మిడుతూరు మండలంలో.. భారీ వర్షం...!

**మిడుతూరు సెప్టెంబర్03, ప్రభాతవార్త ;** ఎట్టకేలకు కొన ఊపిరితో ఉన్న రైతన్న ఆశలకు ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఊరట కలిగించింది. మిడుతూరు మండలంలో 90 శాతం పొలం వర్షాధారంపైనే ఆధారపడి ఉంది. రైతులు వేసిన పంటలకు వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోయే ప్రమాదం నెలకొంది. ఇప్పటికే రైతులు వేసిన పంటలు పచ్చగా కనబడుతున్నాయి గానీ పంట దిగుబడిపై ఆశ సన్నగిల్లింది. అయినా రైతన్న ఆశగా ఎదురు చూడడమే. దీంతో మిడుతూరు మండలంలో పలు ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున రైతులు ఆశించిన వర్షం పడింది. దీంతో కుందు, కాకిలేరు వాగుల్లో నీటి ప్రవాహం మొదలయ్యింది. ఇందువల్ల రైతుల పొలాల్లో బోరుబావుల్లో కూడా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా జలకనూరు గ్రామంలో వీధులన్నీ వర్షపునీటితో వాగులను తలపించాయి. ఏది ఏమైనా ఈ వర్షానికి రైతులకు కొంత ఉపశమనం కలిగింది.



# సారా బారి నుండి కాపాడండి సారూ..!

: గ్రామాలను వీడని సారా మహమ్మరి
: విచ్చలవిడిగా నాటుసారా బట్టిల ఏర్పాటు
: అధికారుల దాడులు..కనిపించని పలితాలు
: పుట్టగోడుగుల్లా పుట్టుకోస్తున్న తయారీ కేంద్రాలు
: గ్రామాలకు తరలిపోతున్న నాటుసారా
: కేసులు పెట్టినా తయారుదారులలో రాని మార్పు
: మండలంలో కుటిర పరిశ్రమగా సారా తయారి





**ప్యాపిలి సెప్పెంబరు3 ప్రభాతవార్త :** మద్యపానం ఆరోగ్యానికి హనికరమని తెలిసినప్పటికి మద్యం అమ్మకాల జోరు తగ్గడంలేదు. మద్యంను నివారించాల్సి న ప్రభుత్వాలే మద్యం విక్రయాలను కోనసాగించడం విశేషం. అక్రమ మద్యాన్ని, నాటుసారా తయారీ, విక్రయాలను అరికట్టాల్సి న భాద్యత ఉన్న అబార్కిశాఖ అధికారులు సిబ్బంది, మద్యం అమ్మకాల లక్షాల సాధనలో మునిగి పోతున్నారు. అధిక ధరలకు మద్యాన్ని కోనుగోలు చేయలేని మద్యపాన ప్రియులు నాటుసారాను ఆశ్రయిస్తున్నారు. తాగునీరు లేని గ్రామాలు ఉన్నాయోమో కాని సారా దోరకని గ్రామం లేదంటే అతిశయోక్తి లేదు. ప్యాపిలి మండలంలోని కొండ ప్రాంతంలో నాటుసారా ఘాటు తగ్గడం లేదు. మండలంలోని వివిధ ప్రాంతాలలో సారా బట్టిలను కుటిర పరి శ్రమలుగా మార్చుకున్నారు. మండల పరిధిలోని సీతమ్మతాండ, బూరుగుల కొండలలో, అలేబాద్‌తాండ పరిసర ప్రాంతాలలో సారా బట్టిలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు చేసి సారాబట్టిలను ద్వంసం చేసి వెళ్ళిన రెండురోజుల్లోనే సారా బట్టిలను ఏర్పాటు చేయడంతో పాటు సారాను తయారు చేసి గ్రామాలకు సరఫరా చేసు_న్నారు. పల్లెసీమల్లో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. నాటుసారా రెడిగా ఉందనే విధంగా సారా తయారీని విచ్చలవిడిగా చేస్తున్నారు. సారా తయారీదారులపై ఎన్ని సార్లు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నప్పటికి మండలంలోని మారుమూల గ్రామాలలో, కోండ ప్రాంతాలలో సారా తయారు, అమ్మకాలు మాత్రంగా ఆగడం లేదు. సారా పానం వల్ల ఆరోగ్యాలకు చేటని తెలిసినప్పటికి సారా ప్రియులు మాత్రం తగ్గేదేలా అంటూ సారాను సేవిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు సారా నిర్మూలనకు కృషి చేస్తున్నప్పటికి ఎందుకు సారా తయారీ కేంద్రాలు తగ్గకపోగా మరింత పెరగడం శోచనీయం. ఇప్పటికైన ఎక్సైజ్ అధికారులు స్పందించి నాటుసారా తయారీ, అమ్మకాలను పూర్తి స్ధాయిలో నివారించాలని ప్రజలు కోరారు.

# అంతటా.. వర్షాబావం..!

- ఎండిన పంటలు .. కంటతడిపెట్టించిన ఖరీఫ్
- ఏటా తప్పని నష్టాల వాత
- వందేళ్ల నాటి అలుముకున్న కరువు పరిస్థితులు
- అడుగంటిన వర్షపాతం
- కోడుమూరును కరువు ప్రాంతంగా ప్రకటించండి



**కోడుమూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** రైతే రాజు.. రైతే దేశానికి వెన్నెముక అని గతంలో నుంచి నాటి వరకు., నేటి వరకు కూడా అందరూ చెప్పుకునే మాటే..! అయితే ఈ మాటలు చెప్పుకునేందుకే కానీ .. ఆచరణలో రైతు కూలీగా మారిన పరిస్థితులు దయనీయంగా ఏర్పడ్డాయి. ప్రకృతి వైపరీత్యాల మూలంగా ఏర్పడుతున్న కరువు కాటకాలకు నేటి అన్నదాతల పరిస్థితులు అగమ్యగోచరంగా తయారైయ్యాయని చెప్పకతప్పదు. మట్టినే నమ్ముకొని బతకు ఈడ్చుతున్న రైతన్నకు నేడూ మట్టినే దూరం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వరుస కరువు కాటకాలతో అల్లాడిపోయే అన్నదాతకు ఏటా నష్టాల వాతలు తప్ప.. వాటి నుంచి బయట పడే పరిస్థితులు లేవు. ఏనాడు కూడా రైతన్న కన్న కలలు నెరవేరక అవి వారికి కలగా మిగిలి పోతున్నాయి. ఇలా ఏటా పకృతి వైపరీత్యాల మూలంగా సంబవించే అతివృష్టి, అనావృష్టి కారణాలకు అన్నదాత సేద్యం దిన దిన గండంలా మారుతో ంది. వ్యవసాయంనే నమ్ముకున్న రైతులు ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజన్‌లో గంపెడు ఆశలతో అడుగు పెట్టిన అన్నదాతకు తీవ్ర బావంతో పంటలన్నీ దెబ్బతినడంతో రైతన్న డిలాపడిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అరకొరగా సాగు చేసిన పంటలన్నీ పూర్తి స్థాయిలో చేతికి రాకుండా పోయ్యాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జూన్ నెల మాసాన తేలిక పాటి వానలతో రైతులను ఊరించాయి. ఈ వానలకే కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాల రైతులు విత్తన సాగు చేసుకున్నారు. ఈ వానలకు అధిక శాతం రైతులు పత్తి పంటలను సాగు చేసుకోగా మరి కొంత మంది రైతులు కంది, ఆముదం, కొర్ర, పొదు తిరుగుడు, సజ్జ పంటలను సాగు చేసుకున్నారు. కాగా తేలిక పాటుగా కురిసిన వానలకే సాగు చేసుకున్న రైతులకు మళ్లీ వానలు కురియలేదు. అడపదడపగా సాగు చేసిన పంటలకు వరుణ దేవుడు ముఖం చాటేయడంతో పంటలు వాడు పట్టే పరిస్థితులకు చేరాయి. జులై మాసంలో మరో సారి తేలిక పాటిగానే వానలు కరిసాయి. ఈ వానలకు మండలంలోని వెంకటగిరి, గోరంట్ల, అమడగుంట్ల, క్రిష్ణాపురం, వర్కూర ం గ్రామాలలో దాదాపు వెయ్యి ఎకరాలలో వర్షాదారం కింద ఉల్లి పంటలను సాగు చేసుకున్నారు. అయితే రైతులు ఉల్లిని సాగు చేసుకునే సమయంలో కురిసిన వానలు తప్ప ఆ తరువాత నుంచి తీవ్ర వర్షాబావం ఏర్పడింది. ఈ పంటలను సాగు చేసుకునే రైతులకు ఎకరానికి రూ.20వేల రూపాయల దాకా ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది సాగు చేసిన రైతులకు గత మూడు నెలల నుంచి వర్షాధార జాడే కరువైంది. మండలంలో సాధరణ సాగు విస్తీర్ణంలో ఇప్పటి వరకు 70 శాతం వరకే వివిధ పంటలను సాగు చేసుకున్నారు. ఇంకా 30 శాతం మేరకు పంటలు సాగు చేసుకునే పరిస్థితులు ఉన్నా వర్షాబావంతో వాటిలై విత్తన సాగు చేయలేదు. వానల కోసం ప్రతి రోజు రైతన్న చినుకు కోసం ఎదురు చూసినా వాటి జాడే కానరాక పోయింది. దీంతో కురిసిన కాస్తంత వానలకు సాగు చేసిన పంటలు కొన్ని ఎదుగుదల లేవు. మరి కొన్ని పంటలు ఎండి పోయ్యాయి. అడుగంటిన వానలకు ఈ ఏడాది రైతులకు కోట్లాది రూపాయల మేరకు పంట నష్టాలకు గురి అయ్యారు.



2లో

**వందేళ్ల నాటి కరువు పరిస్థితులు :** గత వందేళ్ల నాటి కరువు పరిస్థితులు ఏర్పడటం శోచనీయం....

# ఐరన్‌బండ ఎల్లమ్మ.. దేవాలయంలో చోరీ..!

## - హుండీ నగదు, వెండీ అపహరణ



**గోనెగండ్ల సెప్టెంబరు 3 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఐరన్ బండ గ్రామ సమీపంలో ఉన్న ఎల్లమ్మ దేవాల యంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. అందిన సమాచారం మేరకు ఐరన్ బండ గ్రామ సమీపంలో ఎల ్లమ్మ దేవాల యం ఉంది. రోజు మాదిరిగానే ఆది వారం ఉదయం కూడా గ్రామస్తులు ఎల్లమ్మ దేవాల యంకు పూజలు చేసేం దుకు వెళ్లారు. అయితే దేవాలయంలో ఉన్న హుండీ దూరంగా పారేసి ఉంది. దేవాలయంలో ఉన్న హుండీ ని పగులగొట్టి అందులో నగదు, వెండీని దోచుకెళ్లారని ఆలయ పూజరులు తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయం హుండీలో వేసిన నగదును సంవత్సరానికి ఒక్కసారి లెక్కిస్తామని ఆలయ నిర్వహకులు తెలిపారు. చోరి జరిగిన విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏఎస్ఐ తిమ్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. దేవాలయంలో జరిగిన చోరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.



# ఫోర్జరీ సంతకాలతో ఓటర్ సర్వే..!

(తరువాయి)
ఈవిషయం వీఆర్వో మద్దిలేటి వద్దకు వెళ్ళింది. ఆయన సంతకాన్ని పరిశీలించి సరే వదిలేయండి ఓటే కదా అంటూ చాలా సింపుల్ గా మాట్లాడాడు. తర్వాత విషయం కల్లూరు తాహశీల్దారు రమేష్ వద్దకు వెళ్ళింది. ఆయన చెక్‌లిస్ట్ పరిశీలించి వివరాలు చెబుతానన్నారు. కానీ తాహశీల్దారు ఆ విషయం చెప్పిన కొద్దిసేపటికి సదరు ఓటరు సంతకాన్ని ఫోర్జరీ చేసిన సమయంలో ఉన్న బిఎల్ఓ ఫోన్ చేశారు. ఈ సంతకం మీరు ఇంట్లో లేనప్పుడు మా అబ్బాయిలు సంతకం పెట్టారని బుకాయించారు. మా అబ్బాయిలు ఇలాంటి ఫోర్జరీ సంతకం చేయలేదు అని సదరు ఓటరు గట్టిగా మాట్లాడారు. మీ అబ్బాయిలతో సంతకం పెట్టించామని ఎలా చెప్పించాలో మాకు తెలుసు అంటూ సదరు బిఎల్ఓ (మహిళా పోలీస్) మహిళా పోలీస్ కానిస్టేబుల్ ధోరణిలో వార్నింగ్ ఇచ్చారు. ఇదెక్కడి పితలాటం బాబు అని ఓటరు భయపడ్డారు. సచివాలయంలో తనకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ నెంబర్, వేలిముద్రలు, ఆస్తి వివరాలు, ఇతర అంశాలు రికార్డు అయి ఉన్నాయని సచివాలయ సిబ్బంది ఇలా సంతకాన్ని ఫోర్జరీ చేస్తూ పోతే తమ పరిస్థితి ఏమిటని బిఎల్ఓతో వాదించాడు. ఈ విషయం ఇంతటితో వదిలేచయాలని బీఎల్ఓ గట్టిగా హెచ్చరించారు. తాను పైఅధికారులకు ఫిర్యాదు చేస్తానని ఓటరు గట్టిగా చెప్పాడు. తర్వాత మరికొద్ది సేపటికి సదరు బిఎల్ఓ కుటుంబ సభ్యుడినంటూ మరో వ్యక్తి ఫోన్ చేశాడు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయ్... లేదంటే అంటూ స్థానిక నాయకుల పేర్లు చెప్పాడు.. స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పాడు.. అన్ని చెప్పి ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయన్నారు. ఫిర్యాదు చేసేది చేసేదే అని సదరు ఓటరు చెప్పడంతో నీ ఇష్టం వచ్చిన పని చేసుకో... ఏమి చేసుకోలేవు అంటూ హెచ్చరించాడు. ఈ బెదిరింపులు కల్లూరు తాశిల్దారు రమేష్‌కు ఫిర్యాదు చేసిన కొద్ది సేపటికే ప్రారంభం కావడం గమనార్హం.

ఈ పరిస్థితిని చూసిన సదరు ఓటరు ఓటు కోసం ప్రయత్నం చేసే పరిస్థితి నాకు ఉంది కానీ... ఓటు కోసం పోరాడే శక్తి నాకు లేదంటూ వాపోయాడు. ఇలాంటి విషయాలపై ఎన్నికల కమిషన్ స్పందించి ఓటర్ల ఓట్లు తీసేసిన పర్వాలేదు కానీ... ఓటర్లకు వార్నింగ్ ఇచ్చి బెదిరించరాదు అంటూ చెప్పాలని ఓటరు కోరుతున్నారు. ఈ విషయంలో తాశిల్దారు సదరు సంతకాలను ఫోర్జరీ సంతకాలా.. కాదా అంటూ పరిశీలించి తగిన చర్యలు తీసుకుని ఉంటే ఆయన స్థాయికి చాలా బాగుండేది. అంతేగాక ఆయన ఎలక్షన్ డ్యూటీలో సక్రమంగా పనిచేస్తున్నాడు అనే పేరు వచ్చేది. ఫోర్జరీ సంతకం చేసిన వారికి విషయం చెప్పి వారు బెదిరించేలాగా ప్రొత్సహించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న వినిపిస్తోంది. ఏది ఏమైనా ఇంటింటి సర్వేకు వెళ్లడం ఇష్టం లేకపోతే వెళ్ళవద్దు కానీ.... సంతకాలు ఫోర్జరీ చేయవద్దు అంటూ ఓటర్లు వాపోతున్నారు. సచివాలయాలలో ఉన్న డేటాతో ఇలాంటి ఫోర్జరీ సంతకాల వ్యవహారం ఎంతవరకు సాగుతుందో అన్న భయం కూడా ఓటర్లలో ఉంటుంది. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం స్పందించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా విపక్ష రాజకీయ పార్టీలు సదరు ఓటర్లతో మాట్లాడారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్కుఉ ఫిర్యాదు చేస్తామంటూ హామీ ఇచ్చారు. ఇలాంటి వ్యవహారాలపై అధికారులు కచ్చితంగా వ్యవహరిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని స్థానికులు కోరుతున్నారు.

## అంతటా.. వర్షాబావం..!

**(తరువాయి)** 1901న సంబవించిన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర,రాష్ట్రాల వాతావరణ శాఖలు ఇది వరకే ప్రకటించిన విషయం తెలిసిందే. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే అంతటా తీవ్ర వర్షాబాం ఏర్పడింది. గత జూన్,జులై,ఆగష్టు మాసాలలో కురువాల్సిన సాధరణ వర్షపాతం కూడా నమోదు కాలేదని వాతవరణ శాఖలు వెల్లడిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు తామెప్పుడూ చూడలేదని ఆయా గ్రామాల రైతులు అనుకుంటున్నారు. వందేళ్ల నాటి కరువు నేడు ఏర్పడటం తామంతా పెద్ద ఎత్తున నష్ట పోయామని రైతులంతా కన్నీటిపర్యంతమవుతున్నారు. తీవ్ర వర్షాబావంతో నష్ట పోయిన పంటలకు పాలక ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రత్యామ్నయ మార్గాలను కూడా చూపలేక పోయిందని ఆయా గ్రామాల రైతులు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.
కోడుమూరును కరువు ప్రాంతంగా ప్రకటించండి ః ఎప్పుడూ లేనంతగా సంబవించిన కరువు కాటకాల వల్ల నష్ట పోయిన అన్నదాతను తక్షణమే ఆదుకోవాలని కోడుమూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని రైతులు ప్రభుత్వాని కోరుతున్నారు. గత మూడు నెలల నుంచి వానల జాడల్లేలేవని, వానలు లేక పోవడం వల్ల తాము సాగు చేసిన పంటలన్నీ ఎండి పోయ్యాయని, ఈ పంటల సాగు వల్ల తామెంతో నష్ట పోయ్యామని, వర్షబావంతో ఏర్పడ్డ కురువుకు కోడుమూరును కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆయా గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.
కోడుమూరుకు నీటి పారుదల సౌకర్యాలు ఉన్నా .. లేనట్లే... ! ః కోడుమూరు రైతాంగానికి ఇక్కడ తుంగభద్ర దిగువ కాలువ కింద,గాజులదిన్నె ప్రాజెక్టు కింద నీటి పారుదల సౌకర్యాలు ఉన్నా ఆ జలాల వల్ల రైతులు ఏనాడు ఉపయోగించుకున్న దాఖలాలేవు. అందుకే ఆ సౌకర్యాలు ఉన్నాయని చెప్పుకోవాడానికే తప్ప ఏ నాడు వాటి కింద రైతులు సాగు చేసుకునే పరిస్థితులు లేవన్నది చెప్పకతప్పదు. ఇక్కడ నీటి పారుదల శాఖల కింద పనిచేసే అధికారులు ప్రతి ఏటా ఐఎబి సమావేశంలో నిర్ణయించిన ఆయకట్టుకు సాగు నీరు ఇవ్వాలని తీర్మాణం చేసిన ఆయకట్టుకు సాగు నీటిని అందించిన దాఖలాలు లేవు. అందుకే ఈ ప్రాంతంలోని రైతులంతా వారి పొలాలను వర్షాదారం కింద మార్చుకున్నారు. అయితే వర్షాదారంపై ఆధారపడే రైతులకు వరుణ దేవుడే దయగా మారాడు. ఆ దేవుడు ఈ ఏడాది తమను నట్టేట ముంచాడని అన్నదాత విలవిల్లాడుతోంది.హుసేన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## విరుపాపురంలో లోపించిన పారిశుద్ధ్యం..

– ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**హాలహర్వి,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లపై వర్షపునీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్యం లోపం వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లపై మురికినీరు ప్రవహిస్తుండడంతో రోడ్లన్నీ బురదగా ఉన్నాయి. రోడ్లపై తిరగాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికినీరు రోడ్డుపైనే నిల్వ ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్యం లోపం వల్ల రాత్రి పూట విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోకపోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపిడిఓ ఆంటోనిని వివరణ కోరగా విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ్య నివారణ పనులు చేపడుతున్నామన్నారు. కురువ కాలనీ,ఎస్‌సి కాలనీలో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం నిధుల కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.

## ఈరన్నస్వామి వారి అన్నదాన సత్రానికి విరాళం అందజేత



**కౌతాళం, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి అన్నదాన సత్రానికి కర్నూలుకు చెందిన భక్తులు పద్మావతి వైఫ్ ఆఫ్ వెంకటరామిరెడ్డి రూ.50,116 విరాళాన్ని చెక్కు రూపంలో విరాళంగా అందించారు. దేవస్థాన సిబ్బంది వారికి దర్శనం కల్పించి బాండు పేపర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి అన్నదాన సత్రానికి విరాళం అందజేయడం మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందజేసినట్లు చెప్పారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.
**– రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం :** ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి ఆదోనికి చెందిన భక్తులు ఎస్.క్రిష్ణరావు చెక్కు రూపంలో రూ.లక్ష విరాళంగా అందజేశారు. వారికి దేవస్థాన సిబ్బంది స్వామివారి దర్శనం కల్పించి, బాండు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి మున్ముందు కూడా తమవంతుగా సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు.

## హాల్వి-కాత్రికి వరకు రోడ్డు, కల్వర్టును ఏర్పాటు చేయాలి

– గతంలో రైతులు చందాలు వేసుకుని పైపులు వేసుకున్నా సమస్య పరిష్కారం కాని వైనం
– సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల వినతి

**కౌతాళం, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;** మండలంలోని హాల్వి నుంచి కాత్రికి వరకు రోడ్డు, కల్వర్టును ఏర్పాటు చేయాలని హాల్వి గ్రామ ప్రజలు, రైతులు సత్యవీర, రవి, మహేష్, రాజు, హనుమేష్, పెద్ద ఈరన్న, ఆనంద్‌బాబు సంబంధిత అధికారులను కోరుతున్నారు. పొలాలకు కుంబళనూరు, హాల్వి, కాత్రికి, గోతులదొడ్డి గ్రామాల పరిధిలో ఉన్నాయని, మా పంట పొలాలకు వెళ్లేటప్పుడు రోడ్డ, కల్వర్టు ఏర్పాటు చేస్తే వెళ్లేందుకు అనువుగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న రహదారి అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీంతో వంక మధ్యలో ఉండడం వల్ల చాలాసార్లు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. మా పంట పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. సుమారు నాలుగు గ్రామాల రైతులు పొలాలు 2 వేల ఎకరాలు దాకా భూములు ఉన్నాయన్నారు. ఆ వంక ప్రదేశంలో కల్వర్టు నిర్మిస్తే మా పొలాలకు వెళ్లడానికి వీలు కలుగుతుందని, ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో రైతులంతా కలిసి చందాలు వేసుకొని మట్టిని, సిమెంట్, పైపులు వేసుకోవడం జరిగిందన్నారు. శాశ్వత పరిష్కారం కలగలేదన్నారు. రైతులంఆ కలిసి సుమారు రూ.5 లక్షలు వరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, అధికారులు చొరవ చూపి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.



## ఉపాధ్యాయులు జీవితాలు పెన్నెంమీద నుండి పొయ్యిల్లో పడ్డాయి




**నంద్యాల,విద్య,సెప్టెంబరు ,3,ప్రభాతవార్త**
విద్యార్థులు జీవితాలను తీర్చిదిద్దే ఉపాద్యాయులు జీవితాలు అర్ధము లేకుండా పెన్నెంమీద నుండి పొయ్యిలో పడినట్లు ఉన్నాయని ఎపిటీచర్సు ఫెడరేషన్ నంద్యాల జిల్లా ప్రదాన కార్యదర్శి కెవి శీనయ్య, అద్యక్షులు రామయంద్రారెడ్డిలు అన్నారు. అదివారము శీనయ్య అద్యక్షనతన టీచర్సు ఫెడరేషన్స్ సమీవేషము నిర్వహించారు.ఈసందర్బముగా అయన జిల్లా అద్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రీఅపోర్షన్ ద్వారా జూన్‌లో జరిగిన బదలీలు మరియు పదోన్నతులుపొందిన ఉపాద్యాయులకు గత మూడు మాసాల జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అ సమస్యను పరిస్కారము చేయడానికి ప్రభుత్వం క్యాడర్ స్ట్రెంత్ పోజిషన్ ఐడి కేటాయించాలని సియఫ్‌యంయస్ నుండి తొలగించడము జరిగిందన్నారు.గతవారము రోజల నుండి ప్రభుత్వం వీటిపై కసరత్తు చేసినప్పటికి కొత్త సమస్యలు ఉత్పన్నము కావడము జరిగింది.గతంలో క్యాడర స్రైంత మరియు పొజిషన్ ఐడి ఉన్న ఉపాద్యాయుల పేర్లను తొగించడము జరిగింది.అలాగే రాష్ట్రం మొత్తం మీద రెండు గ్రామాలపేర్లుఒకే విదముగా ఎఫ్‌యంయస్‌లో చూపించడము లేదు. అలాగే కొత్తంగా డిడిఓ నెంబర్లు కేటాయించగా పాఠశాలలను మ్యాపింగ్‌చేయకుండా వదిలి వేయడముజరిగింది.దీనివలన కొత్త సమస్యలు ఉత్పన్నమై ఉపాద్యాయుల జీతాల సమస్య మరింత జటిలం చేయడము జరిగింది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు అన్న చందాన జీతాల సమస్య తయారైండి కావున జిల్లా విద్యా శాఖాదికారులురాష్ట్ర విద్యాశాకాదికారులు చేసిన తప్పిదాల వలన సెప్టెంబరు నెల ఉపాద్యాయులు జీతాలను చేసుకోవడానికి వీలు లేకుండా కొత్త కొత్త సమస్యలను సృష్టించడము వలన డిడిఓ అందరూ ట్రెజరీ కార్యాలయము మరియు ఇంటరొనెంట కార్యాలయాల చుట్టు తిరగము జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఈసమస్యను పరిస్కారముచేసి అందరికి జీతాలువచయ్చే విదముగా చేయాలనిడిమాండు చేస్తున్నారుజీసమావేషములో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యంజబాస్కరరెడ్డి సి.నాగేంద్రప్రసాదు,జిల్లా కమిటి సభ్యులు వీరేశ్వరరెడ్డి మహమ్మద అనీఫ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల బిసి సేవా జన సంఘం ప్రదానకార్యదర్శిగా షేక్ చాందినీ

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 3,ప్రభాతవార్త**



దేశంలో బిసి లు ఎదుర్కోంటున్న సమస్యల పరిస్కారము కోసం నేషనల్ బిసి జన సేవా సంఘం ఏర్పాటు చేశామని సంఘం అ సంఘం నేషనల్ సంఘం ప్రదానకార్యదిర్శి షేక్ చాందినీ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశామని అద్యక్షులు బాలాజిసింగ్ చెప్పారు. ముఖ్యంగా బిసి కులాల్లో మహిళలు ఎదుర్కోంటున్న సమస్యల పరిస్కారమునకు చాందినీ నిమిస్తున్నట్లు అయన చెప్పారు.ఈమె ప్రస్తుతము జాతీయ బిజెపి పార్టిలో జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నారని అయిన మహిళ సమస్యల కోసం నిరంతరము ఈమె చేస్తున్న పోరాటాల నుగుర్తించి ఈమెకు బిసి జన సేవా జన సంఘంలో ఈబాద్యతలు అప్పగించామని అయన చెప్పారు. మహిళలు ఎదుర్కోంటున సమస్చలను దీటుగా పరిస్కందని ఈమెకు ఈ బాద్యతలు అప్పగించామని అయన చెప్పారు.

## జెమిలీ ఎలక్షన్‌తో దేశానికి ఒరిగేది లేదు

– మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది



**ఆస్పరి,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** జెమిలీ ఎలక్షన్‌తో దేశానికి ఒరిగేది ఏమీ లేదని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది ఆరోపించారు. ఆదివారం ఆస్పరి మండల పరిధిలోని జొహరాపురం గ్రామంలో మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికార బిజెపి ప్రభుత్వం ఎంతకాలంగా తెరపైకి తెస్తున్న జెమిలి ఎలక్షన్‌ల నోటిఫికేషన్ విడుదల చేయాలని దీనికి మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ఆద్వర్యంలో సలహా కమిటీలో కూడా విపక్షాలకు చోటు దక్కకపోవడం దారుణమన్నారు. దేశంలో మత కలహాల్లో మణిపూర్‌లో దాదాపు 200మంది మరణిస్తే అక్కడ ఎటువంటి విచారణ కమిటీ కూడా చేయకుండ మతకలహాలను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో దళితులు, దళిత మహిళలపైన అత్యాచారాలు,మానభంగాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్రప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తుండగా దళితుల నిరుద్యోగ సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సంజీవ్,జనార్ధన్,నాగార్జున, అనిల్,వీరకుమార్,గోవిందు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెంకాయల వేలంపాట

**హొళగుంద,సెప్టెంబరు 3,ప్రభాతవార్త**
దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి టెంకాయల వేలంపాట ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు వీరనాగప్ప,సోమప్ప,రామ్‌నాయక్,రవినాయక్‌ల ఆద్వర్యంలో దేవరగట్టు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ టెంకాయల వేలంపాటలో నెరణికి గ్రామానికి చెందిన వీరనాగప్ప రూ.5లక్షల16వేలకు పాటపాడి దక్కించుకున్నాడు. ఈ వేలంపాటలో మొత్తం 9మంది పాల్గొన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.1లక్ష ఆదాయం పెరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం మహేష్,రవి స్వామి,గిరి,రమేష్,నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బీరలింగేశ్వర స్వామి కుంభోత్సవం



**హొళగుంద,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన హొళగుందలో వెలసిన శ్రీ బీరలింగేశ్వర స్వామి కుంభోత్సవం మాదాస -మాదారి కురువ కులస్తుల ఆద్వర్యంలో అశేష జనుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. శ్రావణమాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని ఈ కుంభోత్సవాన్ని గ్రామంలో పెద్దబావి వద్ద నుండి గంగిపూజ చేసి అనంతరం భక్తులు మేళతాళాలు,డప్పువాయిద్యాలతో కుంభాన్ని పురవీధుల గుండా ఊరేగింపుగా స్థానిక ఈర్లకట్ట వద్ద వెలసిన బీరలింగేశ్వరస్వామి ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ఆకుపూజ,మహామంగళారతి,ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే మహిళలు,చిన్నారులు నైవేద్యం సమర్పించారు. విచ్చేసిన భక్తులకు కురువ సంఘం నాయకులు అన్నదాన వసతి కల్పించారు. వర్షం కురిసి పంటలు బాగా పండాలని స్వామి వారికి మొక్కుబడులు చెల్లించినట్లు తెలిపారు. అలాగే అందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పూజల్లో మహిళలు,చిన్నారులు భారీగా పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ తీగ చోరీ..



**మిడుతూరు, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;**
మండలకేంద్రమైన మిడుతూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ దాటాక సుంకేసుల బాటకు సమీపంలో పొలంలో వ్యవసాయానికి ఉపయోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ తీగ చోరీకి గురయ్యింది. రాత్రి రైతులు 11 గంటల వరకు పొలాలకు సాగునీరు పెట్టుకున్నారని, ఆ తర్వాత ఈ చోరీ జరిగినట్లు తెలిసింది. పొలంలో దిమ్మపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు కిందికి తోసేశారు. అనంతరం ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్ తీగను దొంగలించినట్లు గుర్తించారు. ఈ సంఘటనతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేని సమయంలో ఇలాంటి సమస్యలు తమను మరింత నష్ట పరుస్తాయని రైతులు వాపోతున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనపరచిన టిడిపి కార్యకర్తకు అభినందనలు



**పెద్దకడబూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీ కార్యక్రమాలను చురుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఏర్పాటు చేసిన మై-టిడిపి యాప్‌లో అత్యధిక పాయింట్లు సాధించి ప్రతిభ కనపరచిన చిన్నకడబూరు గ్రామానికి చెందిన మల్లమ్మగారి నరసన్నను టిడిపి నేత రమాకాంత్‌రెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషిచేస్తున్న నరసన్న సేవలు అభినందనీయమని వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ టిడిపి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ముందు వరుసలో ఉన్న కార్యకర్తలకు చంద్రబాబు పంపిన పార్టీ జెండాను ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.నరసన్నను ఆదర్శంగా తీసుకొనిమిగిలిన కార్యకర్తలు కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దశరథరాముడు,మీసేవ ఆంజనేయులు,అంజి,వీరేష్‌గౌడ్,నరసింహులు,చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవోపా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– అవోపా ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి ఆపరేషన్‌లు
– ఉచిత గుండె, కంటి ఆపరేషన్‌లకు భారీ స్పందన



**ఆదోనిలీగల్, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా), అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఆదివారం చిన్నశక్తి గుడి వద్ద గల జిహేశ్వర పాఠశాలలో ఉచిత గుండె, కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి రోగుల నుంచి భారీ స్పందన లభించింది. డాక్టర్‌లు 125 మందికి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్‌లు, 5 మందికి గుండె ఆపరేషన్‌లు చేయించనున్నట్లు చెప్పారు. ఎన్ఆర్ఐ అండ్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, శిబిరం దాత నగేశ్‌కాకుబాళ్, అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుపాత , కార్యదర్శి మిరియాల శ్రీధర్ మాట్లాడుతూ గుండెకు సంబంధించి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్ కొలెస్ట్రాల్, టీజీఎల్, హెచ్‌డీఎల్, వీడీఎల్, ఈసీజీ, టుడీఏకో, టీఎంటీ పరీక్షలు డాక్టర్‌ల సలహా మేరకు ఉచితంగా నిర్వహించినట్లు చెప్పారు. ఇది అవోపా తరపున 5వ ఉచిత వైద్యశిబిరమని చెప్పారు. గుండె మరియు కంటి పరీక్షలు ఆదోనిలో నిర్వహించిన అనంతరం ఆపరేషన్‌లు అవసరమైన వారికి డాక్టర్‌ల సలహా మేరకు నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రిలో ఉచిత ప్రయాణ సౌకర్యం చేయించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో ఇంకా అవోపా ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, సభ్యులు రంగ, రాఘవేంద్ర, రఘు, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, సంగీత, సభ్యులు బిందు, గీత తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు వెళ్ళి పెన్షన్ అందజేత



**మంత్రాలయం,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వాలంటీర్ నాగరాజు హైదరాబాద్‌కు వెళ్ళి పెన ్షన్ నగదు అందజేశాడు.గ్రామానికి చెందిన ఈడిగ రాజేశ్వరి అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఉంటోంది.అయితే సెప్టె ంబర్ నెలకు గాను ప్రభుత్వం పెన ్షన్ నగదు రావడంతో రాజేశ్వరి హైదరాబాద్‌లో ఉన్న సమాచారం తెలుసుకొని స్వయంగా తాను హైదరాబాద్ వెళ్ళి పెన ్షన్ నగదు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**మిడుతూరు, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;**
మండలంలోని పీరుసాహెబ్‌పేట గ్రామానికి చెందిన నారాయణ, రాములమ్మల కుమారుడు కుమార్(27) అనే యువకుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడు అప్పుల బాధ తట్టుకోలేక, వివాహం కాలేదని మనస్థాపం చెందిన నాలుగు రోజుల క్రితం తన ఇంటిలోనే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కుటుంబీకులు కుమార్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటనపై కుటుంబీలకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు.

## నౌలేకల్‌లో నూతన పింఛన్‌లు పంపిణీ



**పెద్దకడబూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ ఆధ్వర్యంలో గ్రామానికి నూతనంగా మంజూరైన పింఛన్‌లను స్థానిక వైసిపి నాయకులు ఉప సర్పంచ్ హనుమప్ప,నాగరాజు,అంజినయ్య,వెంకటేష్‌లు ఆదివారం పంపిణీ చేశారు.గ్రామంలో అర్హులైన వారు పింఛన్‌ల కొరకు వాలంటీర్ల ద్వారా ఇటీవల సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకున్నారని వారికి నూతనంగా మంజూరైన పింఛన్‌లను పంపిణీ చేశామన్నారు.ఏడాదిలో రెండుమార్లు కొత్త పింఛన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు.గత టిడిపి హయంలో పింఛన్‌దారుడు మృతి చెందేవరకు నూతన పింఛన్‌లు మంజూరు కాలేక ప్రజలు నానా ఇబ్బందులు పడేవారన్నారు.ఇంకా ఎవరైనా పింఛన్‌లు రానివారుంటే ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమ

## పెన్షన్ మంజూరయ్యేంత వరకు విజయ్‌కుమార్‌కు జనసేన పెన్షన్



**బేతంచెర్ల, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లెతాండాకు చెందిన విజయ్‌కుమార్ అనే వ్యక్తికి ప్రభుత్వ పెన్షన్ మంజూరయ్యేంతవరకు జనసేన పార్టీ నుండి ప్రతినెల రూ.2వేల పెన్షన్ అందజేస్తామని జనసైనికులు వట్టినేల నాగరాజు, చిన్నమద్ది లేటి స్వామి, నాయిని రామకృష్ణ, శ్రీకంటి మధు, వీరమహిళ చాముండేశ్వరిలు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం బుగ్గానిపల్లెతాండాలో ఉంటున్న విజయ్‌కుమార్ ఇంటికి వెళ్లి నెలకు సరిపడా సరుకులు, రూ.2500ల నగదును అందజేసినట్లు వారు తెలిపారు. ఇక నుండి ప్రతినెల రూ.2వేలను అందిస్తామన్నారు. విజయ్‌కుమార్ పక్షవాతం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురై కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఉండడంతో తమ వంతు సహకారంగా ఈ పెన్షన్‌ను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. విజయ్‌కుమారే కుటుంబ పెద్ద కావడం వల్ల కుటుంబంలోని సభ్యులందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకుని ఈ సహకారాన్ని అందిస్తున్నట్లు వారు తెలియజేశారు. వారితోపాటు పోల మధు, రంగాపురం మధు, ఆవుల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**బేతంచెర్ల, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక జనసేన నాయకులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ శివశంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం 44మంది జనసైనికులు రక్తదానం చేయడం జరిగింది. కర్నూలు బ్లడ్ బ్యాంకు వారు రక్తసేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు చల్లా మద్దిలేటిస్వామి మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయేవారిని ఆదుకునేందుకు రక్తదాన శిబిరాన్ని తమ వంతు సహాయంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా అనాధ ఆశ్రమంలో చిన్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకంటి మధు, నాయిని రామకృష్ణ, నాగరాజు, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నాగలక్ష్మమ్మకు ఆర్థిక సహాయం అందజేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని రాళ్లకొత్తూరు గ్రామానికి చెందిన కాసుల చంద్రశేఖర్ భార్య కాసుల నాగలక్ష్మమ్మ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో ఆమె కాలుకు తీవ్రమైన గాయం కావడంతో వైద్యులు ఆమె కాలును తొలగించారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న అనంతరం ఆమె ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. అదే విధంగా నాగలక్ష్మమ్మను ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు.

## మతిస్థిమితంలేని వ్యక్తి బీసీ ఇందిరారెడ్డి సొంత నిధులతో పెన్షన్ అందజేత



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన చాకలి పుల్లమ్మకు ముగ్గురు కుమారులు. అందులో ఒక కుమారుడైన సుబ్బరాయుడికి మతిస్థిమితంలేదు. ఇందుకు గత ప్రభుత్వాల హయాంలో రూ.200ల పెన్షన్ మంజూరు చేసి ఇవ్వడం జరిగింది. అయితే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ మతిస్థితిమితంలేని సుబ్బరాయుడికి పెన్షన్ ఇవ్వడం ఆపేశారు. దీంతో సుబ్బరాయుడి తల్లి పుల్లమ్మ పలుమార్లు అధికారుల చుట్టూ, గ్రామంలోని సచివాలయం దగ్గరకు వెళ్లిన అదిలేదు ఇదిలేదంటూ పెన్షన్ రాదని స్పష్టం చేశారు. దీంతో ఆమె ఏమిచేయలేక ఎవరికి చెప్పినా పెన్షన్ మంజూరుకాదని ఆశ వదిలేసింది. ఇటీవలే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు చాకలి పుల్లమ్మ ఇంటి దగ్గరికి బీసీ ఇందిరారెడ్డి వెళ్లగా ఈ యొక్క పెన్షన్ సమస్యను బీసీ ఇందిరారెడ్డి దృష్టికి చాకలి పుల్లమ్మ తీసుకువెళ్లింది. వెంటనే స్పందించిన బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి మేం అండగా ఉంటామని అదే విధంగా మీ కుమారునికి ఇప్పటి నుంచి జీవితాంతం మా సొంత నిధులతో ప్రతినెల రూ.3వేల చొప్పున పెన్షన్ ఇస్తామని వారి కుటుంబానికి బీసీ ఇందిరారెడ్డి హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే బీసీ ఇందిరారెడ్డి తమ సొంత నిధులతో ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులతో ఆదివారం చాకలి పుల్లమ్మకు మొదటినెల పెన్షన్ రూ.3వేలును అందజేశారు. ఈ సందర్భంగా చాకలి పుల్లమ్మ మరియు గ్రామ నాయకులు మాట్లాడుతూ బీసీ ఇందిరారెడ్డి మాకు ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు పెన్షన్ అందజేయడం జరిగిందని ఇందుకు మాకు చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఈ మేరకు చాకలి పుల్లమ్మ, గ్రామ ప్రజలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, వారి సతీమణి బీసీ ఇందిరారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి రూ.2.5లక్షల విరాళం



**బనగానపల్లె, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన పల్లా రవీంద్రబాబు, ఆయన తండ్రి పల్లా శేషయ్యలు రూ.2.5లక్షల విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్ మరియు ఆలయ మాజీ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిలకు ఆదివారం ఆలయం వద్ద అందజేశారు. ఆలయం వద్ద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు తమ వంతు విరాళంగా ఈ నగదు విరాళాన్ని అందజేసినట్లు దాతలు తెలిపారు. ఇందుకు ఈవో రామానుజన్, ఆలయ మాజీ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిలు దాతలను తగురీతిగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేసి ఆలయం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## దూదేకులకు న్యాయం జరగకపోతే ఎన్నికల్లో తడాఖా చూపిస్తాం

**– రాష్ట్రంలో నాలుగు ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపి సీటు ఇవ్వాలి**
**– నంద్యాలలో నూర్‌బాషా దూదేకుల రాష్ట్రస్థాయి సమావేశం**



**నంద్యాల, సెప్టెంబరు 03, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 20లక్షల జనాభా కలిగి ఉన్న దూదేకుల నూర్‌బాషా ప్రజలపై చిన్నచూపు చూస్తే రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు గుణపాఠం చెబుతామని దూదేకుల సంఘం నాయకులు హెచ్చరించారు. నంద్యాలలో ఆదివారం దూదేకుల నూర్‌బాషా రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు పి.బాబన్, అధ్యక్షులు పీర్ మహమ్మద్, షేక్ సలీం, రాష్ట్ర కోశాధికారి డా.దస్తగిరి పర్ల, మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, పెద్ద మస్తాన్, సిద్ధయ్య, సుభాన్, ఖాదర్‌బాషాలు పాల్గొని ప్రసంగించారు. ఏ రాజకీయ పార్టీ అయినా వచ్చే ఎన్నికల్లో దూదేకులకు నాలుగు ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపీ సీటు కేటాయించిన వారికే తమ మద్దతు ఇస్తామని ప్రకటించారు. రాజకీయ పార్టీలు మా ఓట్లను దండుకొని అధికార పీఠం ఎక్కిన వారు ఎలాంటి పదవులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. దూదేకుల కులం పేరును దూదేకుల ముస్లిం లేదా నూర్ బాషా ముస్లింగా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో శ్మశానవాటికలను ఏర్పాటు చేయాలని మైనార్టీ విద్యాసంస్థల్లో దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని కులవృత్తిని ప్రోత్సహించాలని, కళాకారులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలని, షరతులు లేకుండా షాదీతోఫా, రంజాన్‌తోఫా, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులు ఇవ్వాలని, ఎన్ఆర్‌సీ, సీఏఏ, యూసీసీ చట్టాలు అమలు చేయరాదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాసవి దస్తగిరి, ఆదాం సాహెబ్, సోమశేఖర్, హుస్సేనప్ప, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి విగ్రహాల ఏర్పాటుపై కమిటీ సమావేశం



**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 03, ప్రభాతవార్త:** ఈనెల 18వ తేదిన నంద్యాలలో వినాయకచవితి పండుగను జరుపుకునే సందర్భంలో ప్రజలు శాంతియుతంగా పండుగను నిర్వహించుకోవాలని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు డా.జి.రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్, కార్యదర్శి వైద్యం నాగేంద్ర, జిల్లా అధ్యక్షులు ఏవీ.మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమరనాథ్, చలంబాబు, వీవీ.రవీంద్రనాథ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిటీ నిర్వాహకులు పలు సూచనలు చేశారు. విగ్రహాలు ఎత్తులేకుండా తక్కువ ఎత్తులో ఉండాలని, విగ్రహాలను ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనం రోజున త్వరగా నిమజ్జనానికి బయల్దేరాలని, విద్యుత్తు అలంకరణ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్ర సమితి కార్యాలయంలో విగ్రహ నిర్వాహకులు తమ పేర్లను నమోదు చేసుకుని వారి ఇచ్చే పత్రాన్ని పోలీసుస్టేషన్‌లో ఇవ్వాలని ఆదేశించారు. వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో, పోలీసుల సహకారంతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అల్వాల సత్యనారాయణ, దమాం శంకర్, చెన్నంశెట్టి పుల్లయ్య, ఆనంద్, రమణ, వెంకటమోహన్, వీరన్న, గాజుల హరిబాబు, మోహన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు జొన్నగిరి ఎస్ఐకు ఆహ్వానం

**తుగ్గలి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ఈ నెల 6న మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ప్రబోధా సేవా సమితి ఆధ్వర్యంలో జరుగనున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులుకు ఆహ్వాన పత్రికను అందచేసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక జొన్నగిరి కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర, మీసాల సురేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి ఆశీస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలో శ్రీకృష్ణుని చిత్రపటాలు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంద్రన్న, సురకత్తుల శేఖర్, చంద్ర, నబీసాహెబ్, రామకృష్ణ, అశోక్, రంగస్వామిలు పాల్గొన్నారు.

## లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్03, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారిసేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తు అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**దేవనకొండ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామంలో ఆదివారం అక్కలు తమ్ముళ్లకు, చెల్లెళ్లు అన్నలకు రాఖీలు కట్టి రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెళ్లకు అన్న తమ్ముళ్ల రక్షణగా నిలిచే రాఖీ పండుగను వారమంతా జరుపుకుంటారు. అక్క తమ్ముళ్లకు చెల్లెళ్ల అన్నలకు రాఖీ కట్టి ఆప్యాయత, అనారాగాలు పంచుకున్నారు. పల్లెదొడ్డి గ్రామంలో బోయ రక్షిత, లావణ్యలు తమ్ముడు తేజకు రాఖీ కట్టి తమ సోదరి భావాన్ని పంచుకున్నారు.

2హాలహర్వి : శిథిలావస్థకు చేరుకున్న మాచనూరు రోడ్డు

## రోడ్డు చిద్రం..ప్రయాణం నరకం..!




**హాలహర్వి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్వి నుంచి మాచనూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు చిద్రమైంది. ఆ రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. నిత్రవట్టి రోడ్డు అధ్వాన్నంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆగస్టులో కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురై శిథిలావస్థకు చేరుకుంది. రోడ్డుపై మోకాలు లోతు గుంతలు కంకర తేలిపోవడంతో రోడ్డు అధ్వాన్నంగా మారింది. రోడ్డు ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో 3కి.మీ ప్రయాణం దాదాపు గంట సేపు పడుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై గుంతలు ఉండడంతో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మరమత్తులు చేయాలని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. మండల కేంద్రమైన హాలహర్వికి రావాలంటే అర్థగేరి మీదుగా 6కి.మీలు చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు అండగా వైసిపి ప్రభుత్వం

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా నిలుస్తుందని ఆలూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. ఆదివారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని ఖాజీపురం గ్రామంలో వైసిపి యువ నాయకుడు నాగవర్ధన్‌రెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకలో వైసిపి నాయకులు శ్రీధర్, ఓలక్క గారి రాజన్న, సూర్య గుంతకల్ అండ్ టీం, గోవిందు, తిరుమలేష్, ప్రదీప్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సందడితో కిక్కిరిసిన క్యూలైన్లు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్03, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భఖఙ్థ శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



## అన్నివర్గాల పురోగతి తెదేపాతోనే సాధ్యం..!

**హొళగుంద, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారు పురోగతి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మైనార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఆదాం, గాదిలింగలు అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పిలుపుమేరకు తెలుగుతమ్ముళ్లు ఆదివారం హొళగుందలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఏడాదికి రూ.15వేలు చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి, అన్నదాతలకు ఏడాదికి రూ.20వేలు, నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగబృతి, దీపం పథకం కింద 3సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కొళాయి కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే బిసిలకు రక్షణ చట్టం తెచ్చే వారికి అండగా నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ నిలుస్తుందన్నారు. 2024లో నారా చంద్రబాబునాయుడుముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సలీం, తిప్పన్న, నూర్, రామాంజి, గోవిందు, మల్లయ్య, యువ నాయకుడు మంజునాథ్‌గౌడ్, మోయిన్‌లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామికి విశేష పూజలు





**హొళగుంద, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడో ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప, మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, మహిళలు ప్రతి మెట్టుకు బండారు, కుంకుమ అంటిస్తూ, దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. అలాగే మరి కొంతమంది భక్తులు, మహిళలు సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్03, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు మదుసుదన్ మరియు వారి బృందం, హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేశ స్తుతి, శివాష్టకం, మహిషాసురమర్దిని స్తోత్రం, కైలాసగిరివాసా, ఆనందతాండవం తదితర గీతాలకు జిజ్ఞాస, జ్ఞానసాయి సరిత, లాస్యరెడ్డి, అద్వైత, ప్రణవి, మధు, సునిత, తదితరులు నృత్యప్రదర్శన చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## శ్రీశైలం నియోజకవర్గంలో జనసేనా పార్టీకి ఊపిరి

**ఆత్మకూరు సెప్టెంబర్3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో 4నెలలో ఎన్నికలు వాతవరణం వేడేకనున్న నేపధ్యంలో జనసేనా పార్టీ యువకులు ఉత్సహంగా పార్టీ కార్యక్రమాలను పెద్దఎత్తున్న కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణానికి చెందిన జనసేనా పార్టీకి ఊపిరి పోస్తున్న యువ నాయకుడు మురహరి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో చురుకుగా పార్టీ సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడోసారిగా ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్‌ను గెలుపించుకునేందుకు యువత ఉత్సహంగా ఉరకలు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జనసేనా పార్టీ ప్రతిపక్షంలో ఉండి ప్రజల కష్టాలను తెలుసుకునే విదంగా మా అదినేత పవన్‌కళ్యాణ్ ప్రాణాలు కోల్పోయిన కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలచిన ఘనత జనసేన పార్టీకి దక్కిందని కోనియడారు. త్వరలోనే నియోజకవర్గంలో పార్టీ కార్య క్రమాలో చురుకుగా పాల్గోని జనసేన పార్టీ ఆదిష్టానం మేరకు ప్రజలకు అండగా నిలుస్తామని తెలియజేశారు.

## అగ్రకుల ఆధిపత్యానికి దళిత, గిరిజన శాసనసభ్యులు బలి

**– దళిత గిరిజన సంఘాల ఆందోళన**



**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 03, ప్రభాతవార్త:** దళిత గిరిజనులకు సామాజిక, ఆర్థిక రాజకీయ సాధికారిత అనేది ఎండమావని అది కేవలం ఊకదంపడు ఉపన్యాసాలకు మాత్రమే పనికి వస్తుందని దళిత గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఓ ప్రైవేటు హోటల్‌లో అగ్రకుల ఆధిపత్యానికి దళిత గిరిజన శాసనసభ్యులు బలి అనే అంశంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. దళిత బహుజన ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు మేకల లింగస్వామి, గిరిజన రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులు రాజునాయక్, రవినాయక్, ముదావత్ స్వామినాయక్, రాంప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యావంతుడు, పోలీసుశాఖలో ఉన్నత పదవిని అలంకరించిన సౌమ్యుడు నందికొట్కూరు శాసనసభ్యుడు తొగురు ఆర్థర్‌కు అడుగడుగునా అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొగురు ఆర్థర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికి అక్కడ అగ్రకుల ఆధిపత్యానికి తెర లేపారని ఎమ్మెల్యేను నిమిత్తమాత్రునిగా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో శాప్ ఛైర్మన్ భైరెడ్డి సిద్ధార్‌రెడ్డి, టూరిజంశాఖ మంత్రి ఆర్కేరోజా పాల్గొన్న ప్రారంభోత్సవాలకు కనీసం ఆహ్వానానికి కూడా నోచుకోలేదని, అలాగే వారం రోజుల కింద నందికొట్కూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా పిలవకపోవడం కులవివక్షకు నిదర్శనమని దళిత గిరిజన ప్రజాసంఘాలు ఘోషిస్తున్నాయన్నారు. ఇదికేవలం నందికొట్కూరు ఎమ్మెల్యేకే కాకుండా చాలామంది దళిత, గిరిజన ఎమ్మెల్యేలకు అవమానాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు జరిగితే దళిత, గిరిజన సంఘాలుగా చూస్తు ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో గు గ్రం లక్ష్మి, బెల్లం రాజకుమార్, కొమ్ముపాలెం చిరంజీవి, భీమవరం దేవదాస్, ప్రేమ్‌కుమార్, విజయకుమారి, మేకల శేఖం, ప్రవీన్, నిరంజన్, అయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎన్ఓ యాప్‌లో ఓటర్ల వెరిఫికేషన్

**తుగ్గలి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ఓటరు లిస్టు వెరిఫికేషన్ చేసి ఓటరు జాబితాలోని తప్పొప్పులను గుర్తించి అర్హులైన ఓటర్లంతా ఓటు హక్కుకలిగే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని బిఎల్ఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఓటర్ల జాబితా ప్రకారం ఇంటింటికి వెళ్లి ఓటరు లిస్టును పరిశీలించడం జరిగిందన్నారు. ఓటరు లిస్టులో పేరులేని వారికి ఫారం-6 నింపించాలన్నారు. ఎన్నికల కమీషన్ గడువు ముగుస్తున్నందున సెలవుల్లో కూడా ఓటర్ల వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ చంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.



# కృష్ణనది తీరంలో... మజరా గ్రామాలు చీకటిలో జీవితం..!

**ఎంత మంది ప్రజాప్రతినిధులకు చెప్పిన మాగోడు వినరు**

**ఈ రాష్ట్రంకు వెలుగు ఇవ్వడమే మేము చేసిన పాపమా**

**ప్రాణాలు పోతున్న పట్టించుకోవడం లేదు**

**విష స్వరాలతో కురమృగాల మధ్య జీవితాలు**

**కళ్లెదుట పంట పొలాలు ఉన్న సాగుకు అనుమతి లేదు**

**తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య జరుగుతున్న**

**బోటు వివాదాలపై అధికారులు స్పందించండి**

**అత్యావసర పరిస్థితులో వైద్యం అందక**

**ప్రాణాలు గాలిలో దీపం**

**ఆత్మకూరు సెప్టెంబర్3,ప్రభాతవార్త:** ప్రపంచం అన్ని రంగాలలో టెక్నాలాజి పరంగా ముందుకు వెళ్తూన్న ఈ రోజులో రాయలసీమ రతనాల సీమ ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యం చివరకు నీరు కారిపోతుందని చెప్పవచ్చు. అధికారులు పాలకులు చిన్న చూపు చూడడంతో ఈ రాష్ట్రానికి వెలుగును ఇవ్వడమే మేము చేసిన పాపమా అంటూ మజార గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణనది పరివాహాక ప్రాంతంలో ఉపాధి లేక పంటలు సాగు చేసుకునేందుకు పొలాలు లేక నది జలాలపైన ఆదారపడి జీవనం కొనసాగిస్తూ ప్రాణాలను అరి చేతిలో పెట్టుకోని చీకటిలోనే మగ్గి పోతున్న కృష్ణ పరివాహాక ప్రాంతంలో నివాసం ఉంటున్న మజార గ్రామాలపై ప్రభాతవర్తా తెలుగు దిన పత్రిక పాఠకులకు ప్రత్యేక కథనం... శ్రీశైలం డ్యామ్ నిర్మాణం పనులు ప్రారంభం చేపట్టిన నేపధ్యంలో శ్రీశైలానికి వచ్చే బ్యాక్ వాటర్ నీళ్ళతో ముంపు గ్రామాలు దాదాపుగా 40కి పైగా ఆ ప్రాంతంలో ప్రజలు సర్వం కోల్పోయి ఊరురా ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. మరి కొందరు కృష్ణనది పరివాహాక ప్రాంతంలో సొంత గ్రామాలను వదులుకోలేక సంవత్సరాల తరబడి చీకటిలోనే మగ్గి పోతున్నారు. సిద్దేశ్వరం, బలపాల తిప్ప, జానాల గూడెం మాజార గ్రామాలలో నేటికి రహాదారులు సౌకర్యం నామమాత్రంగా ఉండడంతో సరైన సమయంలో వైద్యం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మా ఊరికి విద్యుత్ సరఫరా చేయండని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన అది కేవలం కాగితాలకు మాత్రమే మా సమస్యలు ఉన్నాయే తప్పా ఆచరణకు మాత్రం నోచుకోలేదని కృష్ణ పరివాహాక ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని సంగమేశ్వరం, జానాల గూడెం, బలపాల తిప్ప, సిదేశ్వరం, మజరా గ్రామాలలో సరైన వసతులు లేక ప్రజలు రాత్రివేళ సమయంలో విష పురుగుల భారీన పడి కృష్ణ నది దాటితే ఏడు కిలోమీటరుల పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని సోమశీల దగ్గర వైద్యం చేయించుకునేందుకు దగ్గరంగా ఉటుంది. ఇటూ ఆం ధ్రరాష్ట్రంలోని ఎర్రమఠం గ్రామ పంచాయతీతి పరిధిలో ప్రాధామిక వైద్యశాల ఉన్నప్పటికి అక్కడ సరైన సమయంలో వైద్య సేవలు, వైద్యులు అందుబులో లేకోపోవడంతో ఆత్మకూరు ప్రాంతానికి 45 కిలోమీటరుల మేర ప్రయాణం రాత్రివేళలో ప్రాణపాయ పరిస్థితులో వైద్యశాలకు రావాల్సిన దుస్థితి నెలకొంది.

మాజార గ్రామాలపై ఎందుకు ఇంత చిన్నచూపు.. దాదాపు 45 సంవత్సరాల క్రితం కృష్ణనది పరివాహాక ప్రాంతంలో అనేక గ్రామాలు విద్యుత్ కాంతులతో కలకలాడుతూ సీమకే తలమానిక్యంలా ఉండే ఈ గ్రామాలు ప్రస్తుతం మాజార గ్రామాలుగా ఉండడంతో అధికారులు పాలకులు చిన్న చూపు చూడడంతో నేటికి చీకటిలోనే జీవితాలు కొనసాగిస్తున్నారు. నేటికి ప్రభుత్వాలు పాలకులు, అధికారులు ఎంతో మంది అమూడు మజార గ్రామాల ప్రజా సమసయలు పరిష్కరించడంతో అధికార యంత్రాంగం విఫలమైందని ఆ ప్రాంత ప్రజలు ఘట్‌గా అధికారుల తీరుపై చర్చించుకుంటున్నారు.

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల సరిహాద్దులో మరబోటు అనుమతులు ఇస్తే ప్రాణాలను కాపాడుకుంటాం... గత 6నెలల క్రితం కృష్ణనది తీరంలోని తెలంగాణ, ఆం ధ్ర రాష్ట్రాల సరిహాద్దుల మరబోట్లు తిప్పుతూ ప్రయాణికులను అటు వైపు ఇటు వైపు చేరవేసే విదంగా పరిపాలన కొనసాగించేవారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరవబోట్లు, ఆంధ్రధలో తిరుగడంతో ఆంధ్రబోట్లు, తెలంగాణంలో వెలడంతో రెండు రాష్ట్రాల మధ్య ఓ పెద్ద వివాద స్పదం నెలకొంది. ఒక వైపు పోలీసులు, మరో వైపు అధికార యంత్రాంగం గట్టిగా సూచనలు సలహాలు ఇవ్వడంతో కృష్ణనదిలో మరబోటులు తిప్పడం నిలిచిపోయిన సంగతి అధికారులు విదిమే. అయితే ఎవరైన ప్రాణాలే కదా అని అనుకోని తెలంగాణ రాష్ట్రంలోని అత్యవసర పరిస్థితులో అధికారులు అనుమతులు ఇస్తే ఆంధ్రరాష్ట్రంలో నివాసం ఉంటున్న కృష్ణ పరివాహాక ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడుకోచ్చని సంబందిత శాఖ అదికారులకు, ప్రజాప్రతినిధులకు, పాలకులకు, మజార గ్రామ ప్రజలు తెలియజేశారు.







# దంచికొట్టిన వర్షము-రైతుల మోములో చిరునవ్వు



**కోవెలకుంట్ల,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ అరంభములో కురిసన వర్షలు అటు తర్వాత మొఖము చాటు వేయడముతో రైతులు అందోళన చెందుతున్న తరుణంలో శనివారము రాత్రి ప్రొద్దుపోయిన పిదప కురిసిన బారీ వర్షము దంచి కొట్టింది. దీనితో ప్రదాన రహదారులని న్నంటికి రాక పోకలు నిలిచి పోయాయి.అలాగే గ్రామీణ ప్రాంతాలకు జీవనాదారమైన వాగులు ఉప్పొంగి ప్రవహించగా అర్టిసి బస్ట్టాండు ప్రాంగాణము జలమయము కావడము ప్రయానికులు నానా ఇబ్బందులు పడ్డారు.జూన్ మాసములో అడపాదడపా కురిసిన వర్షాలకు రైతులు కొండంత అశతో ఖరీఫ్ పంటలను సాగు చేశారు. కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో మినుము, కంది, మిరప, వరి పంటలు సాగు చేశారు అయిన విత్తినది మొదులు నేటికి చినుకు రాలక పోవడముతో రైతులు వర్షము కోసం మొఖము వాచి ఉన్నారు.వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటలు సాగు చేస్తే వరునుడు కనికరించక పోవడముతో వర్షము కోసం రైతన్న చూపు నింగి వైపు మరల్చారు. అయితే రెండు నెలలుగా చినుకు జాడ కనిపించక పోవడముతో రైతులు దిగాలు చెందారు. సాగు చేసిన ఖరీఫ్ పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. అగస్టు ముగియడముతో సెప్టెంబరు మాసము అరంభము కావడముతో రబీ పంటలకు అయిన వర్షాలు అనుకూలిస్తాయో లేదో అనుకుంటున్న తరుణంలో బంగాళాఖాతము ఏర ్పడిన అల్ప పీడనము ప్రభావముతో చిత్తూరు వరకు ప్రభావితమైన తుఫాను నంద్యాల జిల్లా వైపు గాలులు వీచడము శనివారము అర్ధరాత్రి వర్షము దంచి కొట్టింది.దీనితో పుడమి తల్లి పులకరించింది.వైసవిని తలపిస్తున్న తరుణములో బారీ వర్షము కురువడముతో పొగలు వేస్తున్న పొలాలు చల్లబడ్డాయి.పొలాల్లో ఎటు చూసిన వర్షాపు నీరు కనిపించడముతో రైతుల మోములో చిరునవ్వు కనించింది.వర్షము కోసం మొఖము వాచిన రైతన్నలకు ఒక్క సారిగా వర్షము దంచి కొట్టడముతో రైతులు కెరింతలు కొట్టారు.రాత్రింతా కురిసిన వర్షానికి కోవెలకుంట్లలో ఒక్క సారిగా 150 యంయం వర్షపాతము నమోదు కావడము విశేషము.ఈ వర్షముతో ప్రదాన రహదారుల్లో ఉన్న వంకలు వాగులన్నీ ఉపొ ంగడముతో రాక పోకలు పూర్తిగా బంద్ అయ్యాయి తిమ్మనాయుని పేట,రహదారిలో సంజామల వద్ద పాలేరు. కోవెలకుంట్ల హరివరము వెళ్ల రహదారిలో క్రిష్టిపాడు వల్ల గాడిద కుంట ఉప్పొంగము అలాగే జమ్మలమడుగుకు వెళ్ల రహదారిలో మాయలూరు వల్ల పాలేరు. అలాగే వల్లంపాడు వద్ద ఎర్రవాగు, నల్లవాగులు ఉప్పొంగి ప్రవహించాయి. అలాగే అర్టిసి బస్టాండు ప్రాంగణమంతా జలమయము అయింది. దీనితో పలు రహదారులకు బస్సులను నిలిపి వేశారు.మొత_ం మీద వర్షము కోసం మొఖము వాచి ఉన్న రైతులకు ఈ వర్షాలతో రైతుల మొములో చిరునవ్వు కనిపించింది.

# రైతుబజార్ పురోగతి ఎప్పుడు..?




**పత్తికొండ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలు నేరుగా రైతుబజార్‌లో విక్రయించేందుకు మద్య దళారులు లేకుండ వ్యాపారాలు చేసుకోవడానికి రైతుల సంక్షేమం కోసం.. రైతులు అభివృద్ది కోసం..ప్రభుత్వం పట్టణాలలో నగరాలలో రైతుబజార్‌లను ఏర్పాటు చేసింది. పత్తికొండ పట్టణంలో రైతులు,వ్యాపారస్తుల కోసం వ్యాపారాలు చేసుకోవడానికి ఊరు నడిబొడ్డున రూ.70లక్షల వ్యయంతో రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. 2021లో స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభమై దాదాపు మూడేళ్ళ గడిచిపోయినా రైతులకు ఉపయోగపడాల్సిన రైతుబజార్ నిరుపయోగంగా ఉండిపోవడం అధికారుల అలసత్వమేనని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతులు రోడ్డు సైడ్ తోపుడు బండ్లలో వ్యాపారాలు చేస్తున్నారు కానీ రైతుబజార్‌లో రైతులు వ్యాపారాలు ఎందుకు చేయడం లేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబజార్‌ను ప్రభుత్వం రూ.70లక్షల వ్యయంతో రైతులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే రైతుబజార్ రైతులకు ఉపయోగం లేకుండా వృదాగా పడిపోయిందని ప్రజలు వాపోతున్నారు. రైతుబజార్‌ను పర్యవేక్షించడానికి సూపర్‌వైజర్,వాచ్‌మెన్‌లను నియమించారు. పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతుబజార్ పురోగతి ఎప్పుడు అని పలువురు ప్రశ్నించుకుంటున్నారు. స్థానిక పట్టణంలో రైతుబజార్ చర్చనీయాంశంగా మారింది. జిల్లా అధికారులు స్పందించి రైతుబజార్ పురోగతి చెందేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# మానవత్వం చాటుకున్న సిఐ..



**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో మంత్రాలయం రోడ్డు నందు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను అటుగా వెళుతున్న పట్టణ సిఐ మధుసూదన్ రావు సహాయం చేసి ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు ఆటోలో పంపించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివారాల్లోకి వెళ్లితే.. ఎమ్మిగనూరు పట్టణంలోని మత్రాలయం రోడ్డు నందు ఆదివారం ఉదయం జరిగిన కారు, బైక్ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలపాలైయ్యారు. అయితే ఊరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా బందోబస్తు నిమిత్తం పట్టణ సిఐ మధుసూదన్ రావు తన వాహనంలో వెళ్లుతుండగా మంత్రాలయం రోడ్డు నందు జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గుర్తించి వెంటనే తన వాహనాన్ని నిలిపి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని స్థానికుల సహాయంతో పట్టుకుని ఆటోలో ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అక్కడ ఉన్న వాహనదారులు, స్థానికులు సిఐ స్థాయి అధికారి స్వయంగా గాయపడిన వారికి సహాయం చేయడంతో సిఐపై హర్షం వ్యక్తం చేశారు. అయితే రోడ్డు ప్రమాంలో గాయపడిన బాషా కానిస్టేబుల్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## నేడు జగనన్నకు చెబుదాం

## - స్పందన కార్యక్రమం కలెక్టరేట్‌లో



**నంద్యాల, సెప్టెంబరు 03, ప్రభాతవార్త:** ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు సోమవారం పట్టణంలోని కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా డా.మనజీర్ జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం ఉదయం 9.30గంటల నుండి ప్రారంభమవుతుందని జిల్లా అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిల్లో కూడా యధాతథంగా స్పందన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు

# దూరంగా ఉండాలి

**ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ.**




**కర్నూలు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం ఎంతో ఉపయోగపడుతుందని ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చీమకుర్తి లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన జిల్లా క్రీడాకారులను ఆయన అభినందించారు .ఈ సందర్భంగా ప్రతి చిన్న క్రీడాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ విద్యార్థులు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని తెలిపారు. కరాటే సాధనలో యోగ, ప్రాణాయామం, బ్రీతింగ్ వంటి ఎక్సర్సైజులు మిలిత మయి ఉన్నాయని, విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి ఉపయోగపడతాయని చెప్పారు. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశం భారతదేశం అని, మన దేశంలో ఉన్నంత యువత ప్రపంచంలో ఏ దేశంలో లేరని చెప్పారు. ఏ దేశం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలన్నా యువత కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని, అలాంటి యువత క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ఉత్తమమైన సాధనమని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటములను సమదృష్టితో చూసే అవకాశం ఉంటుందని, జీవితంలో ఎలాంటి ఆటుపోట్లు ఎదురైనా తట్టుకునే సామర్థ్యం అలవాటు పడుతుందని అన్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన మన జిల్లా క్రీడాకారులు కర్నూలు పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టారని ప్రశంసించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం స్వచ్ఛమైన మంచినీరు తాగడంతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారము, పండ్లు తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు .అలాగే డెంగీ, మలేరియా వంటి వ్యాధులకు గురి కాకుండా దోమ కాటుకు దూరంగా పరిశు భ్రమైన వాతావరణంలో క్రీడలను సాధన చేయాలని చెప్పారు. కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధి కి తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని డాక్టర్ శంకర శర్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి



**అవుకు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఆదివారం నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తరువాత మొదటిసారిగా జిల్లా పార్టీ అధ్యక్షులతో సమావేశమై జిల్లాలో వైఎస్సార్‌సీపీ స్థితిగతుల పై మరియు రాబోయే కాలంలో ఎలాంటి నిర్ణయాలతో పార్టీని ముందుకు నడిపించాలనే విషయం పై చర్చించడం జరిగిందని ముడియాల జయచంద్రారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు షేక్ రఫిక్ బాషా పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం



**ఆదోని,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** విద్యార్థిని,విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్,వైసిపి యువ నాయకులు మనోజ్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక మల్లికార్జున విద్యాలయ రోటరీ క్లబ్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన ఇండోర్ గేమ్స్‌కు ముఖ్యఅతిథులుగా ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,సబ్ కలెక్టర్ సతీమణి సౌత్ ఇండియన్ రైల్వే గుంతకల్ ఏపిఓ క్యాప్రిల్ అరోరా,వైసిపి యువ నాయకులు మనోజ్‌రెడ్డిలు హాజరయ్యారు. ఇండోర్ గేమ్స్‌లో క్విజ్ పోటీలకు 54మంది,ఎలుకేషన్ 60మంది,రూబిక్యూబ్స్ 54మంది,చెస్ 200మంది,డ్రాయింగ్ 125మంది విద్యార్థిని,విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు రోటరీక్లబ్ సర్టిఫికేట్‌తో పాటు మెడల్స్,కప్పులు అందచేశారు. ముందుగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఉమేష్‌పాయి,కార్యదర్శి నితీష్ గాంధీ,అసిస్టెంట్ గవర్నర్ భరత్ షాల ఆద్వర్యంలో జరిగిన క్రీడలను ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని వెలికి తీసేందుకు రోటరీక్లబ్ వారు నిర్వహిస్తున్న ఔట్‌డోర్ ఇండోర్ ఆటల పోటీలకు వేలాదిమంది విద్యార్థులు పోటీలకు హాజరవుతుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు పొందాలంటే ఏదైనా క్రీడల్లో రాణించారా అని అడుగుతున్నారని కావున క్రీడలు కూడా మన జీవితంలో ఒక భాగం కావాలన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసికంగా దృఢంతో పాటు ఉల్లాసంగా ఉంటామని అన్నారు. ఎలాంటి ఎంట్రీ రుసుం లేకుండ రోటరీ క్లబ్ వారు నిర్వహించే క్రీడల పోటీలకు వస్తున్న స్పందన ఎనలేనిదని ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ ధైవదానం,రోటరీక్లబ్ సభ్యులు సునీల్‌రెడ్డి,జీవన్‌సింగ్, సోమశేఖర్‌రెడ్డి,ప్రశాంత్ గాంధీ,ఇతేష్,నితేష్ గాంధీ,రాయచోటి సుబ్బయ్య,పద్మనాభయ్య శెట్టి, శేషయ్య,సందీప్‌రెడ్డి,డాక్టర్ సైఫుల్లా,సాబిర్ అహ్మద్,విట్టా రాజేష్,శివరాం,హుస్సేన్ భాషా,విజయ్ చౌదరి,రఘునాథ్‌రెడ్డి,వికాస్ బండారి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు భరోసా

## - మాజీ ఎమ్మెల్యే బీసీ



**అవుకు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:**

అవుకు మండలంలోని గోకులదినె ్న గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు భరోసా కొరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,బీసీ రామనాథరెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్ ్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీలో సంక్షేమ పథకాలను వివరించి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటువేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి సమానంగా జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని,ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా ఇంటింటికి వెలుతుంటే ప్రజలందరు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలియజేశారు.నవరత్నాల పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ నిబంధనల పేరుతో నవమోసాలు చేస్తున్న ప్రభుత్వంగా పేర్కొన్నారు.ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఎలాంటి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.